# అంబరాన్ని తాకేలా రాష్ట్ర
# అవతరణ వేడుకలు

- ముఖ్య అతిధిగా హాజరుకానున్న సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్
- వేడుకల గోడ పత్రికను ఆవిష్కరించిన జిఎం(సెక్యూరిటీ)/ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బిఆర్ ధీక్షితులు

**కొత్తగూడెం, మే31(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జూన్ 2వ తేదీన అత్యంత ఘనంగా జరిగే 10వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వివరాలు , సంబురాలలో పాల్గొనే ప్రముఖ సినీ,టీవి కళాకారుల ప్రదర్శనల గురించి తెలిపే గొడపత్రికను శుక్రవారం జిఎం( సెక్యూరిటీ)/ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బిఆర్ ధీక్షితులు ఆవిష్కరించారు. ఈ సంధర్భముగా జిఎం( సెక్యూరిటీ)/ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బిఆర్ ధీక్షితులు మాట్లాడుతూ 134 సంవత్సరాల ఘన చరిత్ర గల సింగరేణి సంస్థ జూన్ 2వ తేదీన 10వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకముగా కోల్ బెల్ట్ లోని అన్ని ఏరియాలలో నిర్వస్తున్నామని అందులో భాగముగా కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు వైభవముగానిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ వేడుకలకు సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ముఖ్య అతిధిగా పాల్గొంటారని, ఈ వేడుకలలో ముందుగా ఉదయం 8.00 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు జాతీయ జెండా ఆవిష్కరించటం జరుగుతుంది అని, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రకాశం




స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు. అనంతరం సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ప్రకాశం స్టేడియం నందు పతాక ఆవిష్కరణ చేయడం జరుగుతుంది అని, తదుపరి ఎస్ అండ్ పిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు సమర్పించే గౌరవ వందనం స్వీకరించి వారి అమూల్యమైన సందేశం ఇస్తారన, అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రకాశమ్ స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు.

అదే విధముగా సాయంత్రం 6 గంటల నుండి ప్రకాశం స్టేడియం నందు సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయని గాయకులు మాళవిక, పవన్ కళ్యాణ్ టీంచే గోప్ప సినీ మ్యూజికల్ నైట్, ఈటీవీ జబర్దస్త్ ఫేమ్ రామ్ ప్రసాద్, శాంతి స్వరూప్ల టిమ్ చే అధ్బుతమైన కామెడీ, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ రవి మిమిక్రీ ప్రదర్శన, ఈటివి డి టీం డాన్స్ ఫేమ్ రాజు బృందం చే డాన్స్ ప్రదర్శన, రామ్ అఖిల్‌చే ఇంద్రజాల ప్రదర్శన, ప్రముఖ శాస్త్రీయ నృత్యకళాకారిణి సీతాప్రసాద్ బృందంచే క్లాసికల్ డాన్స్, ఈ కార్యక్రమాలకు ప్రముఖ యాంకర్ దీప్తి పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని సింగరేణీయులు కొత్తగూడెం పట్టణ మరియు పరిసరప్రాంత ప్రజలు తిలకించి విజయవంతం చేయగలరని జిఎం( సెక్యూరిటీ)/ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బిఆర్ ధీక్షితులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమములో జిఎం( సెక్యూరిటీ)/ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% ఆర్సి (ఎఫ్ఏసి) బిఆర్ ధీక్షితులు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డివై.పిఎం బి.సుశీల్, సీనియర్ పిఓ లు టి.శ్రీనివాస రావు, జికే.కిరణ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎంసీ.పోస్ నెట్,సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రైవేట్ విద్యా సంస్థల్లో కౌంటర్ సేల్స్ పై
# చర్యలు తీసుకోవాలి

- ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం, మే31(కెరటం ప్రతినిధి)**

ప్రైవేట్ కాలేజీలు,స్కూళ్ళలో నిభందనలకు విరుద్ధంగా కౌంటర్లు ఏర్పాటు చేసి బుక్స్,యూనిఫామ్,షూస్ లు అమ్ముతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికారుల అండదండలతో ప్రైవేట్ పాఠశాలల,జూనియర్ కళాశాలల వారు విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు.నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ వస్తువులను అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సెలవు దినాల్లో క్లాస్ లను నిర్వహిస్తున్నా విద్యా శాఖ అధికారులు విద్యా సంస్థల వారు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.బయట 1000 రూపాయలు ఉన్న యూనిఫాంకు 4000,500 ఉన్న షూసుకు 2000 వరకు వసూలు చేస్తున్నారని బుక్స్ అయితే ఇష్టం వచ్చినంత వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అధిక ఫీజులపై ఎవరైనా తల్లిదండ్రులు అడుగుతే అడ్మిషన్ కాన్సిల్ చేస్తామని ఇంకో స్కూల్లో జాయిన్ చేసుకోకుండా టీసీ పై రాస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.